శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

## 23-07.2026 నుండి 29-07-2026

**గత రెండు రోజుల వాతావరణం**

తెలంగాణలో గత రెండు రోజులుగా సాధారణంగా ఆకాశం మబ్బులతో ఉండి, అక్కడక్కడ ఉరుములతో కూడిన జల్లులు, తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిశాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు 32 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మధ్య, కనిష్ట ఉష్ణోగ్రతలు 24 నుండి 24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయి.

**వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 30 నుండి 32 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 23 నుండి 24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**మొదటి రోజు** (**22/07/2026 08:30** గంటల నుండి **23/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." బలమైన ఉపరితల గాలులు (30–40 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**రెండవ రోజు** (**23/07/2026 08:30** గంటల నుండి **24/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." బలమైన ఉపరితల గాలులు (30–40 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.

**మూడవ రోజు** (**24/07/2026 08:30** గంటల నుండి **25/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." బలమైన ఉపరితల గాలులు (30-40 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**నాలుగవ రోజు (25/07/2026 08:30 గంటల నుండి 26/07/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." బలమైన ఉపరితల గాలులు (30-40 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**ఐదువ రోజు** (**26/07/2026 08:30** గంటల నుండి **27/07/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది." బలమైన ఉపరితల గాలులు (30-40 కి.మీ./గంట వేగంతో) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీచే అవకాశం ఉంది.

**కూరగాయలు**

- పొడి వాతావరణం ఉన్నప్పుడు నేలలో తేమ ఆరిపోకుండా ఉండటానికి, కలుపు మొక్కలను అరికట్టడానికి ప్లాస్టిక్ లేదా సేంద్రీయ (ఎండుగడ్డి, ఆకులు) మల్చింగ్ పద్ధతిని ఉపయోగించాలి. ఇది నేల ద్వారా వ్యాపించే తెగుళ్లను తగ్గిస్తుంది.
- నర్సరీలో నారు కుళ్లు లక్షణాలు కనిపించిన వెంటనే మాంకోజెబ్ @ 2 గ్రా./లీటరు నీటికి లేదా మెటాలాక్సిల్ + మాంకోజెబ్ 72% WP @ 2.5 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- వర్షం కురిసిన తర్వాత లేదా పొడి వాతావరణం ఉన్నప్పుడు పొటాష్ వంటి ఎరువులను వేయాలి. ఇది మొక్కకు తెగుళ్లను తట్టుకునే శక్తిని ఇచ్చి, కాయ నాణ్యతను పెంచుతుంది. భారీ వర్ష సూచన ఉన్నప్పుడు ఎరువులు వేయకూడదు.
- ఎక్కువ రోజులు పొడి వాతావరణం (కరువు పరిస్థితులు) ఉండే ప్రాంతాల్లో తక్కువ నీటితో సాగే, కరువును తట్టుకునే గోరుచిక్కుడు (గువార్), అలసందలు, బెండకాయ, చిక్కుడు, గుమ్మడి, బీర, కాకర మరియు పుచ్చకాయ వంటి కూరగాయ పంటలను సాగు చేసుకోవడం లాభదాయకం.
- నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడానికి మరియు ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవడానికి వీలైనంత వరకు బిందు సేద్యాన్ని (Drip Irrigation) అవలంబించాలి .
- పంట అవసరాలకు అనుగుణంగా సమతుల్య ఎరువులను వేయాలి. పొడి వాతావరణ పరిస్థితుల్లో యూరియా వంటి ఎరువులను ఎక్కువగా వేయకూడదు. ఎందుకంటే ఇది మొక్కలు అతిగా/మెత్తగా పెరిగేలా చేసి, పురుగులు మరియు తెగుళ్లు త్వరగా ఆశించడానికి కారణమవుతుంది.
- రసం పీల్చే పురుగులు మరియు వైరస్ వ్యాధులను వ్యాప్తి చేసే కీటకాలను నియంత్రించడానికి ఎకరానికి 20 పసుపు రంగు జిగురు అట్టలు మరియు 20 నీలం రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలి.
- పేను బంక, తెల్లదోమలు, తామర పురుగు వంటి రసం పీల్చే పురుగుల నివారణకు వర్షం లేని సమయంలో ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ./లీటరు నీటికి లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- **మిరప**
  - ఎత్తైన, నీరు నిల్వ కాకుండా ఉండే నర్సరీ మడులను ఏర్పాటు చేయాలి. విత్తన శుద్ధి చేసి, సరైన నీటి పారుదల సౌకర్యం కల్పించడం ద్వారా నారు కుళ్ళు వ్యాధి మరియు అధిక వర్షాల వల్ల కలిగే నష్టాన్ని నివారించవచ్చు.
  - నల్ల తామర పురుగులు మరియు మిరప లీఫ్ కర్ల్ వైరస్‌ను తట్టుకునే హైబ్రిడ్లను ఎంపిక చేయాలి. అర్క తేజస్వి (Arka Tejaswi) హైబ్రిడ్ సాగుకు అనుకూలంగా సిఫారసు చేయబడింది. నర్సరీలో విత్తనాలను వరుసల పద్ధతిలో విత్తడం వల్ల మొక్కల పెరుగుదల మెరుగుపడి, నిర్వహణ సులభంగా ఉంటుంది.

పండ్లు

- **మామిడి**
    - ➢ 10 సంవత్సరాల వయసు గల ప్రతి చెట్టుకు బాగా చివికిన పశువుల ఎరువు (సుమారు 50 కిలోలు) చెట్టు పాదులో వేయాలి మరియు సిఫారసు చేసిన మోతాదులో 1500 గ్రా యూరియా + 4000 గ్రా SSP + 1000 గ్రా పోటాష్వేసుకోవాలి (MOP). కత్తిరింపులు చేసిన 15 రోజుల వరకు నత్రజని ఎరువులు వేయకూడదు.
    - ➢ ఆకు గూడు కట్టు పురుగుల గూళ్ళను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ/లీ లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా/లీ. పిచికారీ చేయాలి.
    - ➢ కాండం తొలుచు పురుగు ఉన్నట్లయితే, గట్టి ఇనుప తీగను లోపలికి చొప్పించి బయటికి లాగి, చంపాలి. అలాగే రంధ్రాలలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. మందును 1 మి.లీ నీటికి కలిపిన ద్రావణాన్ని లేదా పెట్రోలు లేదా అల్యూమినియం ఫాస్పైడ్బిళ్ళలను వేసి బంక మట్టితో మూయాలి.
- **జామ**
    - ➢ టీ దోమ మరియు గజ్జితెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండుపుల్లలను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోత్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
    - ➢ తగినంత తేమ ఉంటే 05 సంవత్సరాలు ఆ పైన వయసు గల ప్రతిచెట్టుకు బాగా చివికిన పశువుల ఎరువు (సుమారు 75 కిలోలు) ప్రతి చెట్టు పాదులో వేయాలి మరియు సిఫారసు చేసిన మోతాదులో 545 గ్రా యూరియా + 1250 గ్రా SSP + 425 గ్రా పోటాష్వేసుకోవాలి (MOP).
- **సీతాఫలం** - నేలలో తగినంత తేమ ఉన్నట్లయితే, చెట్టు పాదులో బాగా చివికిన పశువుల ఎరువు (50 కిలోలు) మరియు వేప పిండి లేదా ఆముదం పిండి (1 కిలో)తో పాటు సిఫార్సు చేసిన మోతాదులో రసాయన ఎరువులను (250 గ్రాముల యూరియా, 350 గ్రాముల SSP మరియు 100 గ్రాముల MOP) వేయాలి.
- **నిమ్మ మరియు బత్తాయి**
    - ➢ తగినంత వర్షం పడకపోతే, నిమ్మమరియు బత్తాయి లేత తోటలలో మొక్కల పెరుగుదల కోసం నీటిపారుదల ద్వారా నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి.
    - ➢ బత్తాయి మరియు నిమ్మలో పరిపక్వతకు వచ్చిన 'అంబేబహార్' (జనవరి – ఫిబ్రవరిలో పూత, జూలై-ఆగస్టులో కోత) పంటను కోయాలి.

- బత్తాయి తోటలో లీఫ్ మైనర్ పురుగు కనిపించినట్లయితే, ఇమిడాక్లోప్రిడ్‌ను లీటరు నీటికి 0.3 మి.లీ చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

- నేరేడు
  - చెట్ల చుట్టూ నీరు నిల్వకుండా డ్రైనేజ్ ఏర్పాటు చేయాలి.
  - అధిక తేమ ఉన్న సమయంలో తోటలను తరచూ పరిశీలించి పురుగులు, తెగుళ్లను గుర్తించాలి.
  - సిఫార్సు చేసిన ఎరువులు మరియు మొక్కల సంరక్షణ చర్యలను వర్షాల మధ్య వచ్చే పొడి రోజుల్లో చేపట్టాలి.
  - భారీ వర్షాలు లేదా బలమైన గాలుల వల్ల దెబ్బతిన్న కొమ్మలను కత్తిరించి తొలగించాలి. దీంతో వ్యాధుల వ్యాప్తి తగ్గుతుంది.

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

- పసుపు
  - అడపాదడపా కురిసే నిరంతర వర్షాలు లేదా అధిక ఉష్ణోగ్రతలు ఉన్న ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పసుపు రైతులు పంట పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
  - ఎక్కువకాలం పొడి వాతావరణం ఉన్నప్పుడు, నేలలో తేమను కాపాడటానికి తగిన మల్చింగ్ విధానం ఉపయోగించాలి.
  - వర్షపాతం పరిమాణం మరియు దాని విస్తరణను బట్టి 2–4 సార్లు నీటిపారుదల అందించాలి.
  - పొలంలో నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే, మురుగునీటి కాలువలను శుభ్రంగా ఉంచి, అదనపు నీరు సులభంగా బయటకు వెళ్లేలా చూడాలి.
- అల్లం:
  - అడపాదడపా కురిసే నిరంతర వర్షాలు లేదా అధిక ఉష్ణోగ్రతలు ఉన్న ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో, అల్లం రైతులు రైతులు పంట పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
  - వర్షపాతం పరిమాణం మరియు విస్తరణను బట్టి 2 – 4 సార్లు నీటి పారుదల అందించండి.
  - వేర్లు బయట పడకుండా నివారించడానికి, వేర్ల పెరుగుదలను మెరుగుపరచడానికి మరియు మొక్కలను నిటారుగా ఉంచడానికి మట్టిని ఎగజిమ్మే పనిని చేపట్టాలి.
  - పొలంలో నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే, మురుగునీటి కాలువలను శుభ్రంగా ఉంచి, అదనపు నీరు సులభంగా బయటకు వెళ్లేలా చూడాలి.

- **అలోవెరా** - నాటిన వెంటనే మొదటి నీటిపారుదల ఇవ్వాలి. మొక్కలు బాగా స్థిరపడే వరకు అవసరాన్ని బట్టి మరో 2–3 సార్లు నీటిపారుదల చేయాలి.
- **అశ్వగంధ** - విత్తిన 150–180 రోజుల తర్వాత పంట కోతకు సిద్ధమవుతుంది. మొత్తం మొక్కను వేర్లతో సహా పీకి, (Crown) పైభాగం నుండి 1–2 సెం.మీ. ఎత్తులో కాండాన్ని కోసి వేర్లను పైభాగం నుండి వేరు చేయాలి. వేర్లను నీడలో బాగా ఆరబెట్టాలి.
- **లెమన్‌గ్రాస్** - 45 X 45 సెం.మీ. లేదా 60 X 45 సెం.మీ. దూరంలో నాటా . ప్రతి గుంతలో 1–2 స్లిప్‌లను 5–8 సెం.మీ. లోతులో నాటాలి.
- **జెరానియం** - జెరానియం ప్రధానంగా వర్షాధార పంట. అయితే అధిక దిగుబడి కోసం అవసరమైనప్పుడు నీటిపారుదల తప్పనిసరిగా అందించాలి. పంటను పాలీహౌస్‌లో సాగు చేసినట్లయితే, నీటిపారుదల కోసం ఫాగర్లను ఉపయోగించాలి.
- **పుదీనా** - కోత అనంతరం ఆకులు మరియు కొమ్మలను నీడలో బాగా ఆరబెట్టి, తరువాత ఆవిరి స్వేదనం (Steam Distillation) ద్వారా నూనెను వెలికితీయాలి. సంవత్సరానికి హెక్టారుకు 60–80 కిలోల నూనె దిగుబడి పొందవచ్చు.
- **తులసి** - ఒక హెక్టారు విస్తీర్ణానికి నారు పెంచడానికి సుమారు 500 గ్రాముల విత్తనం అవసరం. వెదజల్లే (Broadcasting) పద్ధతిలో హెక్టారుకు 1.5–2.0 కిలోల విత్తనం అవసరమవుతుంది.
- **కొత్తిమీర** - పొలంలో నీరు నిల్వకుండా సరైన డ్రైనేజ్ ఏర్పాటు చేయాలి. కలుపు మొక్కలను తొలగిస్తూ, బూజు తెగులు కాండం కుళ్లు వంటి శిలీంధ్ర వ్యాధులను గమనించాలి. వర్షాల మధ్య వచ్చే పొడి రోజుల్లో అవసరమైతే నీటిపారుదల నిర్వహించాలి. కోతకు సిద్ధమైన పంటను పొడి వాతావరణంలో కోసి, దిగుబడిని పూర్తిగా ఎండబెట్టి నిల్వ చేయాలి.
- **మెంతులు** - పొలంలో అధిక నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కలుపు నివారణతో పాటు ఆకు మచ్చ తెగులు (Leaf Spot) వంటి శిలీంధ్ర వ్యాధులను గమనించాలి. ఎరువుల వాడకాన్ని వర్షం లేని రోజుల్లో మాత్రమే చేపట్టాలి. కోతను ఎండగా ఉన్న రోజుల్లో చేసి, ఉత్పత్తిని బాగా ఎండబెట్టి నిల్వ చేయాలి.
- **ఆయిల్ పామ్**
  - వర్షాకాలంలో ముందు జాగ్రత్తగా కొమ్ము పురుగు నివారణకు ప్రొపికోనాజోల్ + డైఫెనోకోనాజోల్ @ 1 మి.లీ./లీటర్ లేదా కార్బెండాజిమ్ + మాంకోజెబ్ @ 3 గ్రా./లీటర్ + స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ @ 2 గ్రా./లీటర్ మిశ్రమంతో ద్రావణాన్ని తయారు చేసి, మొక్క మొవ్వ భాగం గెలల మీద మరియు పాదు భాగంలో తడిచేలాగా పిచికారి చెయ్యాలి.
  - గానోడెర్మా తెగులు సోకిన ఆయిల్ పామ్ మొక్కలకు ఈ క్రింది పద్ధతులలో చికిత్స చేయాలి: ప్రొపికోనజోల్ (ఒక్కో ఆయిల్ పామ్ మొక్కకు 40 లీటర్ల నీటిలో 80 మి.లీ. మందుకలిపి) తో నేలను తడపడం, పైరాక్లోస్ట్రోబిన్ +

టెబుకోనజోల్ (100 మి.లీ. నీటిలో 10 మి.లీ.) తో కాండానికి ఇంజెక్షన్ చేయడం, మరియు కాండానికి శస్త్రచికిత్స చేసి, ఆ తరువాత కార్బెండాజిమ్ + మాంకోజెబ్ (1 లీటరు నీటిలో 10 గ్రాములు) పేస్టులా పూయాలి.

- సంచి పురుగు, ఆకు సాలెపురుగు మరియు గొంగళి పురుగుల నివారణకు, లాంబ్డా సైహలోత్రిన్‌ను లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

**పూలు**

- **చామంతి** – చామంతి మొక్కలు నాటిన ఒక నెల తర్వాత తలలు తృంచాలి. ఫెర్టిగేషన్ ద్వారా సిఫార్సు చేసిన ఎరువుల మోతాదు ప్రకారం మిగిలిన పావు వంతు భాస్వరం మరియు ముప్పావు వంతు నత్రజని, పొటాషియం ఎరువులను అందించాలి. తెగుళ్ల దాడిని నివారించడానికి ముందస్తు జాగ్రత్తగా వేపనూనె 1% @ 4 మి.లీ/లీ చొప్పున పిచికా   చేయాలి.
- **బంతి** - బంతి లో నత్రజని 3kg/ha ఎరువులను స్ప్లిట్ డోస్‌గా వేయాలి. తెగుళ్ల దాడిని నివారించడానికి వేపనూనె 1% @ 4 ml/l ను నివారణగా పిచికారీ చేయాలి.